శనివారం, తెలంగాణ
08 నవంబర్ 2025
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## నాగారం మున్సిపాలిటీలో ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు



**కీసర, నవంబరు 07, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపల్ కార్యాలయంలో మాతృభూమి గీతం వందే మాతరం రచయిత బంకింఛంద్ర చటర్జీ రచించిన స్ఫూర్తిదాయక గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీలో కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. నాగారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు కలిసి వందే మాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా దేశభక్తి ఉత్సాహంతో కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా వందే మాతరం గీతాన్ని సామూహికంగా గానం చేయడం దేశభక్తి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది అని కొనియాడారు. ప్రతి పౌరుడు భారత మాత పట్ల గౌరవం, గర్వం కలిగి ఉండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి. నాగిరెడ్డి మేనేజర్, బి. నాగేశ్వరరావు, రెవెన్యూ అధికారి, కార్యాలయ సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### రైతులకు మద్దతు ధర కల్పించేందుకే..
## కొనుగోలు కేంద్రాలు
### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**వికారాబాద్, నవంబర్ 7(నినాదం):** రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం వట్టిమీనపల్లిలో పీ ఏ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్ ఫెడ్ సౌజన్యంతో పీ ఏ సీస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ ఏ సి ఎస్ చైర్మన్ రాంరెడ్డి, ఏ ఎం సి చైర్మన్ గీతా సింగ్, ఏ వో జ్యోతి, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతం రచనకు 150 ఏండ్లు
### పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వేడుకలు
### పాల్గొన్న రాచకొండ సిపి సుదీర్‌బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్7,(నినాదం):** వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాచకొండ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆధ్వర్యంలో కమిషనరేట్ సిబ్బంది అందరూ కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ.. వందేమాతర గీతం స్వాతంత్ర్య సమర సమయంలో ప్రజలను ఒకటిగా చేర్చడంలో చాలా పెద్ద పాత్ర పోషించిందని తెలిపారు. ఈ గీతం దేశ ప్రజలలో దేశభక్తిని నింపి, భిన్నత్వంలో ఏకత్వం అనే భావనను పెంపొందించిందని చెప్పారు. అలాగే దేశవ్యాప్తంగా వందేమాతర గీతం 150 ఏళ్ల వేడుకలు జరుగుతున్నాయని, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్‌లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించామని సీపీ తెలిపారు.

### బస్సు ప్రమాద బాధితులకు
## పరిహారం అందజేత



**చేవెళ్ళ నవంబర్ 07(నినాదం):** చేవెళ్ళ మండల పరిధిలో మీర్జాగూడ వద్ద సోమవారం 3వ తేదీన జరిగిన బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కర్ణాటక రాష్ట్రం, గుల్బర్గా జిల్లా, షెడం తాలూకా, బానూర్ గ్రామానికి చెందిన నాగమణి రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ..7,00,000/- (రూపాయలు ఏడు లక్షలు) ప్రకటించింది. ఈమెరకు శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగమణి కుటుంబ సభ్యులకు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా 3న జరిగిన మీర్జాగూడ బస్సు ప్రమాదం చాలా దురదృష్టకరమని, చనిపోయిన మనిషిని తీసుకురాలేము, ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా వుండాలని రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయల నష్టపరిహారం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





నిప్పంటించుకుని మహిళ ఆత్మహత్యాయత్నం
కాపాడిన ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి

# ఖాకీ కర్తవ్యం
# తోడైన మానవత్వం

**కర్తవ్యంలో అంకితభావముంటే మానవత్వం సైతం దానికి తోడవుతుందనటానికి ఇన్స్ పెక్టర్ ఇంద్రసేనారెడ్డే నిదర్శనం. సివిలియన్స్ నుండి వచ్చిన ఓ ఫోన్ కాల్ కు ఆయన స్పందించిన తీరు ఓ నిండు ప్రాణాన్ని రక్షించింది. కనీస బాధ్యత మరిచిన సమాజానికి మరోసారి మానవత్వాన్ని గుర్తుచేసింది.**

*– గోదావరిఖని నవంబర్ 7 (నినాదం)*

### వివరాలివి......

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో శుక్రవారం రాత్రి ఒళ్లు గగుర్లుపొడిచే ఓ ఘటన సంభవించింది. స్థానిక సింగరేణి మెడికల్ కళాశాల ఎదురుగా గల చెట్ల పొదల్లో ఒకరు శరీరానికి మంటలు అంటించుకొని అరుస్తున్నారు. గమనించిన సదరు కళాశాల విద్యార్థులు స్థానిక వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డికి సమాచారం అందించారు. సత్వరమే స్పందించిన ఆయన ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా, అక్కడ ఒక మహిళ సగం కాలిన శరీరంతో ప్రాణాపాయ స్థితిలో పడి ఉంది. తన సిబ్బంది సహా కళాశాల విద్యార్థుల సహాయంతో స్వయంగా ఇన్స్పెక్టర్ ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఇంద్రసేనారెడ్డి విధులపట్ల కనబర్చిన విధేయత, యూనిఫారంపై గౌరవాన్ని పెంచగా. పోలీసంటే స్థానికుల్లో భరోసా నింపింది. ఇక సమాచారంతో పాటు విద్యార్థుల బాధ్యత, మనుషుల మధ్య ఉండాల్సిన మానవత్వాన్ని గుర్తుచేసింది.

## సిద్దిపేటలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**సిద్దిపేట(నినాదం):** దేశ సమైక్యత కోసం పోరాడిన సర్దార్ పటేల్ ఆశయాలను సాధించడం మన అందరి బాధ్యత అని మేరా యువ భారత్ – మై భారత్' ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట నర్సయ్యలు పేర్కొన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ సమైక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 'మేరా యువ భారత్ – మై భారత్' ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వెంకట నర్సయ్య, జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్లు డా. మహేష్ పర్శరాములు, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి 'సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉక్కుమనిషి స్ఫూర్తిని చాటుతూ దేశ సమైక్యత కోసం పోరాడిన సర్దార్ పటేల్ ఆశయాలను సాధించడం మన అందరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయన 150వ జయంతిని అధికారికంగా నిర్వహించాలనే కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 'ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్' పేరిట ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల భాగంగా అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు



సిద్దిపేట జిల్లాలో పలు ఏక్తా యాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. అక్టోబర్ 31న సర్దార్ పటేల్ విగ్రహాలకు నివాళులు అర్పించి, ముస్తాబాద్ చౌరస్తా నుండి విక్టరీ చౌరస్తా దాకా, అక్కడి నుండి కోమటి చెరువు ఓపెన్ ఆడిటోరియం వరకు ఏక్తా మార్చ్ నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఏక్తా మార్చ్‌లు జరుగుతాయని అధికారులు తెలిపారు. యువత పటేల్ స్ఫూర్తిని ఆచరిస్తూ, దేశ సమైక్యత కోసం తమ వంతు కృషి చేయాలని, సిద్దిపేటలో జరగబోయే 'మేరా యువ భారత్ ఏక్తా ర్యాలీ'లో ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వలుస సుభాష్, అధికం రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్, సిడిఆర్ అనాలిసిస్‌పై..
## జిల్లా పోలీసులకు ఒకరోజు వర్క్‌షాప్





**వికారాబాద్, నవంబర్ 7 ( నినాదం ):** వికారాబాద్ జిల్లా పోలీసులకు సైబర్ క్రైమ్, కాల్ డేటా రికార్డు సి డి ఆర్ అనాలిసిస్‌పై జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో డి టి సి నిపుణులతో జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి ఐ పీ ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే పోలీసు సిబ్బంది తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కాల్ డేటా రికార్డు సి డి ఆర్ విశ్లేషణ ద్వారా నేరాలను ఛేదించడంలో మరింత వేగం, స్పష్టతసాధ్యమవుతుందని వివరించారు. జిల్లాలో సైబర్ క్రైమ్ సంఘటనలను గణనీయంగా తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలు, ముఖ్యంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాల్సిన ఆవశ్యకత గురించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి రాములు నాయక్, ఎస్.శ్రీనివాసులు డిఎస్పి, డి టి సి,శ్రీనివాస్ రెడ్డి డిఎస్పి వికారాబాద్, జానయ్య, డిఎస్పి, డిసిఆర్‌బి వికారాబాద్, తో పాటు, సిఐలు ఎన్. శ్రీధర్ రెడ్డి కోడంగల్, ఎస్.శ్రీనివాస్ రెడ్డి పరిగి జి.వెంకట్ మొమింపేట్, మరియు వై. నాగేశ్ కరణ్ కోట్, ఎస్.ఐ.లు, 02 మంది హెచ్.సి.లు, పి.సి.లు, 34 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం





### • రోడ్లపై గుంతలు పూడ్చిన యువకులు

**చేవెళ్ల నవంబర్ 07 (నినాదం):** చేవెళ్ల మండల పరిధిలోని చన్ వెళ్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మాయం మారింది. రోడ్డుపై గుంతలు పూర్చాలని ఎన్నోసార్లు అధికారులకు విన్నపించిన, రోడ్డును బాగా చేయలేదు. పామేనా మెయిన్ చౌరస్తా నుండి రోడ్డు శాంక్షన్ అయింది అని కాంట్రాక్టర్ చేయడం లేదని అధికారులు నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారు. ఈ మేరకు గ్రామంలోని యువకులు స్వచ్ఛందంగా తమ వంతు సాయంగా చందాలు వేసుకొని రోడ్డు పైన ఏర్పడ్డ గుంతలను మట్టితో పూడ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యపు వైఖరిని వీడి బీటి రోడ్డు వేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో యువకులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ఇబ్బంది పెట్టొద్దు
### సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**సిద్దిపేట (నినాదం):** పత్తి రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పాత పద్ధతిలో సీసీఐ కొనుగోళ్లు చేపట్టాలని,రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్న కపాస్ కిసాన్ యాప్ ను రద్దు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతిని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ కోరారు..శుక్రవారం రోజున కలెక్టరేట్ లో ఆయన కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా మంద పవన్ కలెక్టర్ తో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పత్తి పంట దెబ్బతినడంతో రైతాంగానికి తీవ్ర నష్టంతో ఆందోళన చెందుతున్న క్రమంలో లక్షల్లో పెట్టుబడులు పెట్టి పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ యాప్ ద్వారా రైతులు స్మార్ట్ ఫోన్ లో ఒకరోజు ముందు స్లాట్ బుక్ చేసుకోవాలని, గతంలో ఎకరానికి 12 క్వింటాళ్లు కొనుగోలు చేసిన సిసిఐ, ఈసారి 7 క్వింటాళ్లకు కుదించడం రైతు కు తీవ్ర నష్టం చేకూరుతుందని,పత్తికి తేమ శాతం 12 నుంచి 20శాతానికి పెంచాలని, రైతులను ఇబ్బందులకు గురి చేసే ఆంక్షలు పెట్టి మరోసారి నడ్డి విరిచే విధంగా రైతన్నకి వ్యతిరేకంగా తీసుకొచ్చిన ఈ కపాస్ యాప్ ను ఎత్తివేసి నేరుగా పాత పద్ధతిలోనే పత్తిని కొనుగోలు చేయాలని కలెక్టర్ ను వారు కోరారు ఆయనతో పాటు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్దన్ ఉన్నారు

## నమ్మకాన్ని వమ్ము చేసిన దుర్మార్గుడు

**వికారాబాద్, నవంబర్ 7(నినాదం ):** ఆడపిల్లలను ఎంత నమ్మకం ఉంటే తప్ప ఇతరుల వెంట పంపించరు తల్లీ తండ్రులు. వారి నమ్మకాన్ని వమ్ము చేసి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన సంఘటన శుక్రవారం జిల్లాలో కలకలం రేపింది. వసతి గృహంలో దింపి రమ్మని ఎంతో నమకం తో తెలిసిన ఆటో డ్రైవర్ వాహెద్ తో తమ కూతురును పంపించారు. నమ్మకంగా ఆటోలో తీసుకుని వెళ్ళి మోమిన్ పేట మండలం దేవరంపల్లి అటవి ప్రాంతంలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు మరో వ్యక్తి నర్సింలు సహకరించినట్లు తెలిసింది. ఇద్దరిపై మోమిన్ పేట పోలీసులు పొక్స్ కేసు నమోదు చేశారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఈఈకి వినతి
### నెమలి అనిల్ కుమార్



**కాప్రా, నవంబర్ 7 (నినాదం):** మల్లాపూర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్లో వేగం పెంచి సత్వరంగా పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) నాగేందర్ ని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కలిసి కోరారు. మల్లాపూర్ డివిజన్ లో జరుగుతున్న సిసి రోడ్లు, బీటీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులపై కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఈఈ ని కలిసి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విన్నవించినట్లు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, నవంబర్ 7 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ లో సూర్యదేవర గార్డెన్స్ లో శంబిపూర్ నివాసులు అర్కల జీతయ్య ముదిరాజ్ కుమార్తె, నర్సింగ్ రావు గార్డెన్స్ లో మల్లంపేట్ నివాసులు మాలా స్వామి కుమార్తె వివాహ వేడుకల్లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని నూతనవుతు వార్లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్లంపేటలోని నూతనంగా ఏర్పాటు చేసిన కోకా డిలైట్స్ బేకరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, శామీర్ పేట్ హనుమంత్ రావు, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, మరియు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ వ్యవసాయం మానవ ఆరోగ్యానికి మేలు చేస్తుంది
### ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట(నినాదం):** ది మాస్టర్మైండ్స్ స్కూల్ విద్యార్థులు ఆర్గానిక్ వ్యవసాయం పై అవగాహన కోసం దాని ద్వారా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకోవడానికి స్కూల్ ఉపాధ్యాయులు వారిని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామంలో నీ వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక వ్యవసాయం ఎక్కువగా రసాయనిక మందులపై ఆధారపడుతోంది. ఇది మన ఆరోగ్యానికి హానికరం. గత నాలుగు సంవత్సరాలుగా మేము భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నాం. అధికంగా పురుగుమందులు వాడటంవల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆర్గానిక్ వ్యవసాయం అత్యంత అవసరం మీరు కూడా మీ తల్లిదండ్రులతో సాధ్యమైనంత వరకు ఆర్గానిక్ ద్వారా పంటలను పండించాలి, దాని ద్వారా ఆరోగ్యం బాగుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిని అమ్ముకునేదెలా
# దిక్కు లేని స్థితిలో రైతన్న..!



**పాలేరు నవంబర్.7.( నినాదం) :** మద్దతు ధర రూ.8,110 హుళక్కే.తేమ నిబంధనలతో ధరల్లో కోత 8% లోపు ఉంటే మద్దతు ధర.ఆపై ప్రతి పాయింటుకు రూ.81 కోత.12% మించి ఉంటే కొనుగోళ్లకు నో చెప్పుతున్నారు,చాలాచోట్ల 15-30% దాకా తేమ కొనుగోళ్లపై పరిమితి. ఎకరాకు 7 క్వింటాళ్లే. ప్రైవేటులో రైతుల అమ్మకం ఎల్-1, ఎల్-2, ఎల్-3 నిబంధన ఎత్తేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు,గురువారం,నుంచి కొనుగోళ్లు బంద్.రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ ప్రకటన,ప్రభుత్వం చర్చల దరిమిలా బంద్ వాయిదా.కొనుగోళ్లు యథాతథం,ఖమ్మం, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఖమ్మం పరిధిలోని సిసిఐ కొనుగోలు కేంద్రం సాయి బాలాజీ జిన్నింగు మిల్లు తల్లంపాడు నందు వ్యవసాయం, దిగుబడులు పడిపోయిన స్థితిలో పత్తి,రైతులకు మరో అకాల వర్షం,కష్టం, వచ్చిపడింది. పెట్టుబడుల కోసం ఎక్కడెక్కడో అప్పులు తెచ్చి ఆరుగాలం కష్టపడి పండిస్తే.ఇప్పుడు వారికి పత్తి పంటను అమ్ముకోవడమే గగనమవుతోంది. అంతంతమాత్రంగా వస్తున్న దిగుబడులను అమ్ముకొని పెట్టుబడి ఖర్చులైనా మిగుల్చుకోవాలని ఆరాట పడుతున్న రైతులు పంటను విక్రయించడానికి పడరాని పాట్లు పడుతున్నారు. దీనికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కఠిన నిబంధనలే కారణమన్న అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. వర్షాలు ముబ్బు పట్టిన వాతావరణ పరిస్థితుల కారణంగా తేమ పరంగా ఉన్న నిబంధనలతో రైతులకు మద్దతు ధర దక్కడం లేదు.పత్తి అమ్మకాల్లో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్'తో ఇబ్బందులు తప్పడం లేదు.మూడుసార్లకన్నా ఎక్కువగా స్లాట్లు బుక్ చేస్తే వివరాలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఖమ్మం,జిల్లా వ్యాప్తంగా ఈసారి 33 లక్షల క్వింటాళ్ల మేర పత్తి మార్కెట్కు వస్తుందని తొలుత అంచనా వేశారు.వర్షాల కారణంగా దిగుబడులు బాగా తగ్గిపోవడంతో 6 నుంచి 8 క్వింటాళ్ల మేర మాత్రమే వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.సీసీఐ నిబంధనల ప్రకారం.తేమ 8 నుంచి 12లోపు ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తున్నారు.సాధారణంగా నవంబరు,డిసెంబరు నెలల్లో పత్తిలో తేమ 15 నుంచి 30శాతం వరకు ఉంటుందని రైతులు చెబుతున్నారు.ఎనిమిది శాతంకన్నా ఎక్కువ తేమ ఉంటే.ఎక్కువగా ఉన్న ప్రతి శాతానికి రూ.81 మేర కోత విధిస్తున్నారు.12శాతానికి మించి తేమ ఉంటే కొను గోలు చేయడం లేదు. ఫలితంగా తేమశాతం ఎక్కువగా ఉన్న రైతులు పంటను తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు.జిల్లాలో ఇప్పటి వరకు సీసీఐ 412 మంది రైతుల నుంచి 7,961 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. ఇందులో క్వింటా పత్తికి సర్కారు నిర్ణయించిన మద్దతు ధర రూ.8,110 దక్కింది కేవలం 52 మంది రైతులకే! పైగా కొనుగోళ్లపైనా పరిమితులు విధించడం రైతులకు ప్రతిబంధకంగా మారింది. గత ఏడాది ఎకరానికి గరిష్ఠంగా 12 క్వింటాళ్ల వరకు పత్తిని కొనుగోలు చేస్తే,ఈసారి 7 క్వింటాళ్ల వరకే కొంటున్నారు.ఇక సీసీఐ కఠిన నిబంధనలకు జిన్నింగ్ మిల్లర్లూ ఇబ్బంది పడుతున్నారు.ప్రధానంగా ఎల్-1, ఎల్-2, ఎల్-3 నిబంధనలు ఎత్తి వేయాలని కొన్నాళ్లుగా డిమాండ్ చేస్తున్న రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ గురువారం నుంచి కొనుగోళ్లను నిలిపివేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 322 మిల్లులకు సీసీఐ జాబ్ వర్క్ అలాట్మెంట్ చేస్తామని చెప్పి కొన్ని మిల్లులకు మాత్రమే చేయడంతో సమస్యలు పై రైతులతో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ చర్చించారు జన్నింగ్ మిల్లుకు సంబంధించిన రికార్డులును మార్కెటింగ్ అధికారి ఈ సందర్భంగా పరిశీలించారు.ఈ నేపథ్యంలో కొనుగోళ్ల బంద్ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కొనుగోళ్లు యథాతథంగా సాగుతాయని చెప్పారు.జిన్నింగ్ మిల్లుల యజమానులకూ సమస్యలే,ఎల్-1, ఎల్-2, ఎల్-3 నిబంధనలతో సంబంధం లేకుండా జిన్నింగ్ మిల్లులన్నింటికీ సమానంగా పత్తిని సరఫరా చేయాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన అన్నం సేవ



**ఖమ్మం, నవంబర్ 07(నినాదం):** అనాథ మృతదేహానికి అన్నం సేవా సభ్యులు అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం జి ఆర్ పి పోలీస్ పరిధిలో నర్తకి టాకీస్ ప్రాంతంలో గుర్తుతెలియని ఈ 50 సంవత్సరాల మగ వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి చెందినాడు మృతదేహం దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదు మృతదేహాన్ని పోలీసు వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచినారు ఇప్పటివరకు ఈ మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాథ శవంగా భావించి జి ఆర్ పి పోలీస్ వారు శవ పరీక్ష అనంతరం అంత్యక్రియలు చేయమని అన్నం ఫౌండేషన్ కి అనుమతి పత్రాన్ని ఇచ్చినారు రైల్వే పోలీస్ సిబ్బంది వైద్యశాల సిబ్బంది సమక్షంలో మార్చురీ నుండి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## మెడికవర్ హాస్పిటల్‌లో అరుదైన వెన్నుముక శస్త్రచికిత్స విజయవంతం




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలోని మెడికవర్ హాస్పిటల్ లో అరుదైన వెన్నుముక శస్త్రచికిత్సను నిర్వహించారు. 47 ఏళ్ల వయస్సు గల చిన్నులు అనే రోగికి వెన్నెముక శస్త్రచికిత్సను ప్రసిద్ధ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య నిపుణుల బృందంతో కలిసి విజయవంతం చేశారు. శుక్రవారం మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య మాట్లాడుతూ గత కొంతకాలంగా చిన్నులుకి తీవ్రమైన వెన్నునొప్పి, కాళ్లలో నిస్పృహ, చేతులలో నిస్పృహ నడవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. వివిధ ఆస్పత్రిలలో తిరిగినా సాధారణ చికిత్సలతో ఉపశమనం లేకపోవడంతో మెడికవర్ హాస్పిటల్ న్యూరో విభాగాన్ని సంప్రదించారు. పరిశీలనలో వెన్నుముకలో నరాలపై ఒత్తిడి ఉందని గుర్తించి, శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు నిర్ణయించామన్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతులు, న్యూరో మానిటరింగ్ సదుపాయాలతో, శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఆపరేషన్ జరిగిన మరుసటి రోజు పేషెంట్ ను నడిపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. వెన్నెముక సమస్యలు వయస్సుతో పెరుగుతుంటాయన్నారు. కానీ సకాలంలో గుర్తించి చికిత్స పొందితే పూర్తిగా కోలుకోవచ్చన్నారు. ఆధునిక టెక్నాలజీ వల్ల ఇప్పుడు క్లిష్టమైన న్యూరో సర్జరీలు కూడా సులభంగా చేయగలుగుతున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ యజ్ఞ, సెంటర్ హెడ్ స్వామి, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి



**ఖమ్మం, నవంబర్7 (నినాదం):** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి చెందిన సంఘటన ఖనా పురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఖమ్మం గోపాలపురం ప్రాంతంలోని కాశ్మీర్ దాబా ఎదురుగా శుక్రవారం అర్ధరాత్రి సుమారు 1:00 సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి ఒక మగ వ్యక్తి (సుమారు వయసు 22 నుంచి 25 సం,,) మరణిం చడం జరిగింది. ఎవరికైనా ఇతని గురించి వివరాలు తెలిసి నట్లయితే ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ తెలిపారు.

## సన్మానానికి వచ్చిన శాలువాతో గౌన్లు
### చిన్నారులకు అందజేసిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



**వేములవాడ, నవంబర్ 07(నినాదం) :** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా తన సన్మాన సత్కారాలకు వచ్చిన శాలువాలతో గౌన్లను కుట్టించి చిన్నారులకు అందజేశారు వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి. వేములవాడ పట్టణం కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలోని బెడ బుడగ జంగాల కాలనీలోని నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నా రులకు శాలువాలతో కుట్టించినటువంటి గౌన్లను శుక్రవా రం ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్మాన సత్కారాలకు వచ్చిన శాలువా లతో చిన్నారులకు గౌన్లు కుట్టించి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. పట్టణ సిఐ వీర ప్రసాద్ ఉన్నారు.

## క్యాన్సర్ పట్ల ప్రజలు అవగాహనతో,
# అప్రమత్తతతో వుండాలి

**అసంక్రమిత వ్యాధుల జిల్లా నివారణ అధికారి డా. డి.రామారావు.**

**నేడు జాతీయ క్యాన్సర్ నివారణ అవగాహన దినం**



**ఖమ్మం, నవంబర్ 07(నినాదం):** జాతీయ క్యాన్సర్ నివారణ అవగాహన దినం సందర్భంగా అసంక్రమిత వ్యాధుల జిల్లా నివారణ అధికారి డా.డి. రామారావు. ప్రజలకు క్యాన్సర్ నివారణకు అవసరమైన జాగ్రత్తలు, క్యాన్సర్ నివారణ పట్ల అవగాహన కల్పించారు. దైనందిన జీవితంలో క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన చాలా అవసరం. క్యాన్సర్ అనేది ఒక్కరోజులో వచ్చే వ్యాధి కాదు. ఇది జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పర్యావరణ ప్రభావాలు, వంశపారంపర్య కారణాల వలన క్రమంగా ఏర్పడే ప్రమాదకర వ్యాధి. దుమపానం, మద్యపానం, పోగాకు నమలడం వంటి అలవాట్లను పూర్తిగా మానేయాలి. తీసుకునే ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలు, ట్రనధాన్యాలు, గింజలు, పీచు ఎక్కువగా వుండే కాయగూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం ద్వారా శరీర రక్షణశక్తి ( రోగానిరోధక శక్తి ) పెరుగుతుంది. బేకరీ పదార్థాలు, బయట రోడ్ల మీద అమ్మే తిను పదార్థాలను పూర్తిగా తగ్గించాలి. రోజువారీ శారీరక శ్రమ, యోగ , స్ట్రెస్ మానేజ్మెంట్ ద్వారా హార్మోన్‌ల సమతుల్యత కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటాము.

రోజువారీ జీవితంలో ఏమైనా తాగాలన్నా, తినాలన్నా పేపర్ కప్స్ , పేపర్ ప్లేట్స్ వాడడం వల్ల కూడా వాటిని తయారు చేయడానికి ఉపయోగించిన రసాయనాల ద్వారా విషపదార్థాలు ఏర్పడి ఆరోగ్యానికి హానికారకంగా మారి రకరకాల క్యాన్సర్లకు కారణమవుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళల సంపూర్ణ ఆరోగ్యాన్ని లక్ష్యంగా చేసుకుని మహిళలు ఎదుర్కొనే 8 ప్రధాన ఆరోగ్య సమస్యలపై దృష్టి సారిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక వైద్య సేవలను, మందులను ఉచితంగా అందిస్తున్నారు. ప్రతి మంగళవారం మహిళలకు ఈ ప్రత్యేక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తేవడం, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపడం. ప్రతి మహిళా ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండాలని కోరుకోవడం. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి 57 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి కార్పొరేట్ ఆసుపత్రులలో లభించే అనేక చికిత్సలు ఇక్కడ అందిస్తారు.

క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి, నిర్ధారించడానికి, వ్యాధి వ్యాప్తిని తెలుసుకోవడానికి, చికిత్సకు ముందు దాని స్థాయిని అంచనా వేయడానికి, చికిత్స ఎంతవరకు పనిచేస్తుందో పర్యవేక్షించడానికి శారీరక పరీక్షలు, రక్త పరీక్షలు (ట్యూమర్ మార్కర్లు), ఇమేజింగ్ పరీక్షలు, బయాప్సీ, ఎండోస్కోపీ, జన్యు పరీక్షలు, క్యాన్సర్ సాధారణ స్క్రీనింగ్ పరీక్షలు - రొమ్ము క్యాన్సర్ మమోగ్రఫీ, గర్భాశయ క్యాన్సర్ పాప్ స్మియర్ పరీక్ష, పెద్దప్రేగు క్యాన్సర్ పెద్దప్రేగు దర్శిని ద్వారా గుర్తించి చికిత్సలు అందిస్తారు. క్యాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తిస్తే, చికిత్స చేయడం సులభం, నయం అయ్యే అవకాశాలు ఎక్కువ. కావున ప్రజలు క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహనతో వుండాలని అసంక్రమిత వ్యాధుల జిల్లా నివారణ అధికారి డా. డి. రామారవు తెలిపారు

## నిరవధిక బంద్‌కు సహకరించాలి
### ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం) :** ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల కోసం తాము చేస్తున్న నిరవధిక బంద్ కు సహకరించాలని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రాకపోవడంతో తాము కళాశాలలు నడపలేని పరిస్థితిలో ఉన్నామని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకమైన ఈ వేళ గత నాలుగు రోజుల నుండి కళాశాలలు నిరవధికంగా బంద్ చేసి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. వాటికి మద్దతు ఇవ్వాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని కోరారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో తాము జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని, అద్దె భవనాల అద్దె కూడా కట్టలేకపోతున్నామని, అదేవిధంగా విద్యార్థుల అకౌంట్లో స్కాలర్షిప్ డబ్బులు కూడా రాకపోవడంతో వారు పరీక్ష ఫీజు కూడా చెల్లించలేకపోతున్నారని అన్నారు. ప్రధాన కార్యదర్శి నరాల సుధాకర్ మాట్లాడుతూ గత్యంతరం లేని పరిస్థితిలోనే కళాశాలలను బంద్ పెట్టడం జరిగిందని, ఇటు కళాశాలలో మనుగడను కాపాడుకోవడానికి, విద్యార్థుల భవితవ్యం కాపాడడానికి మాత్రమే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదని, మమ్మల్ని మేము కాపాడుకునే ప్రయత్నంలో భాగమే ఈ నిరసన అని తెలిపారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ ప్రైవేట్ కళాశాల బందుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని తాము కూడా ప్రైవేటు కళాశాల వెన్నంటి ఉంటామని, తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిస్మరణ్ రెడ్డి, గురువేందర్ రెడ్డి, సూర్య ప్రకాష్, శ్రీనివాస రాజు,గిరి,నవీన్,విజయ్,సుజన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధన కోసం పోరాడుదాం

**గుండాల, నవంబర్ 7 (నినాదం):** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, బాటన్న, ఎస్కే అజ్గర్ స్తూపాల వద్ద జెండాలు ఎగరవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా గుండాల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ముక్తి సత్యం, కొమరం సీతారాములు, మండల కార్యదర్శి అరెం నరేష్ మాట్లాడుతూ భూమి, బుక్తి ,పేద ప్రజల విముక్తి కోసం 1969 ఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ ఆవిర్భవించి గోదావరి లోయ పరివాహక ప్రాంతాలలో దున్నేవానికి భూమి కావాలని నినాదంతో చ%శీ%ద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో ఖమ్మం వరంగల్ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతర పేద ప్రజలకు లక్షలాది ఎకరాలు



పోడు భూములను నరికించి పోడు భూములకు పట్టాలు సాధించే క్రమంలో అనేకమంది అమరులయ్యారని ముఖ్యంగా నవంబర్ నెలలో చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, గడ్డం వెంకట్రామయ్య దొరన్న లాంటి యోధులు తమ అమూల్యమైన ప్రాణాలు పేద ప్రజలకు అంకితం చేశారు.ఇల్లందు ఏజెన్సీ ప్రాంతంలో పేద ప్రజల కోసం పోరాడుతూ ఎల్లన్న, లింగన్న, బాటన్న ,ముక్తార్ పాష, కాచినపల్లి అమరులు, కొండన్న అనేకమంది అమరులయ్యారని వారి ఆశయసాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ నెల19న హైదరాబాదులో జరుగు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల నాయకులు పర్శక రవి,యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణ, పెండకట్ల పెంటన్న, మానాల ఉపేందర్, పాయం ఎల్లన్న,భానోతు లాలు, భూక్య వెంకన్న, గొగ్గేల శ్రీను, కల్తి నరసింహారావు, తాటి రమేష్, కల్తి ప్రమోద్, మోకాళ్ళ పోతయ్య, దుగ్గి శేఖర్, వాగబోయిన బుచ్చయ్య, ఎట్టి సుధాకర్,ఈసం లక్ష్మీనారాయణ, అరెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో ఉత్సాహం
# నింపిన గేయం వందేమాతరం

### పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం) :** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో ఉత్సాహం నింపిన గేయంగా వందేమాతరం చరిత్రలో నిలిచిపోయిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ఆర్ బివిఆర్ఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం 150 చోట్ల ఈ కార్యక్రమాన్ని పండగలా చేయాలని నిర్ణయించిందని అన్నారు. 150వ సంవత్సరాన్ని ఇలా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సామూహికంగా వందేమాతర గీతాలాపన చేశారు. ఈనెల 26 వరకు వివిధ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. అనంతరం నాయకులు, విద్యార్థులతో కలిసి స్వదేశీ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ఆర్ బివిఆర్ఆర్ సొసైటీ చైర్మన్, అధ్యక్ష, కార్యదర్శులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తడిసిన పంటలను షరతులు లేకుండా మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

**13న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి**

**న్యూ డెమోక్రసీ, రైతు సంఘాలు**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం) :** తడిసిన పంటలను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. తిరుమలయ పాలెం మండలం బచ్చోడు గ్రామంలో పాలేరు డివిజన్ స్థాయి కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయ న పాల్గొని, మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి, వరి, మొక్కజొన్న వంటి పంటలు వర్షాలతో తడిసి పోయిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ నెల 13న అఖిల భారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు వేలాది మంది రైతులతో ధర్నా నిర్వహించ నున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు.ప్రభుత్వం రైతుల పంటలను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం కొనసాగిస్తే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో కలిసి విస్తృత స్థాయిలో ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరిం చారు.ఈ కార్యక్ర మంలో న్యూ డెమోక్రసీ తిరుమలా యపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, జిల్లా నాయకులు శీలం సుదర్శన్, సురేష్, గొర్రెపాటి వీరస్వామి, అచ్చా ఉప్పలయ్య, పి. నాగయ్య, నరసింహ, నాగరాజు, రామస్వామి, శ్రీకాంత్, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శనివారం, తెలంగాణ
08 నవంబర్ 2025
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## మోకాళ్ల నొప్పులకు నూతన పరిష్కారం
### రోబోటిక్ సర్జరీతో శాశ్వత పరిష్కారం




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 07 (నినాదం):** మోకాల నొప్పులకు అత్యాధునిక శాస్త్ర చికిత్స రోబోటిక్ సర్జరీ ద్వారానే సాధ్యం అని యశోద హాస్పిటల్, హైదరాబాద్ (సోమాజిగూడ) ఆర్థోపెడిక్ నిపుణులు డా. సునీల్ దాచేపల్లి తెలిపారు.స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఇప్పుడు మోకాలు మార్పిడి ఆపరేషన్లు చాలా సాధారణమైన విగా మారాయని, ఫిజియోథెరపీ చేసినా, నెలల తరబడి చికిత్స తీసుకున్నా కొన్ని సందర్భాల్లో ఫలితం లేకపోవచ్చని, దీని వలన ప్రజల్లో అనేక అపోహలు, భయా లు ఉన్నాయని చెప్పారు. మోకాలు మార్పిడి శస్త్రచికిత్స పూర్తిగా విజయవంతమైందని, దీనివల్ల నొప్పులు తగ్గి, సాధారణ జీవితాన్ని సులభంగా కొనసాగించ వచ్చని అన్నారు. ప్రపంచవ్యా ప్తంగా ప్రతి సంవత్సరం లక్షల్లో మోకాలు మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని వివరించారు. రోబోటిక్ సర్జరీ ప్రస్తుతం అత్యాధు నిక పద్ధతిగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఇది సాంప్రదాయ మోకాలు మార్పిడి కంటే మరింత కచ్చితంగా పనిచేస్తుందని చెప్పారు నడిచేటప్పుడు ఒక్కటి,రెండు డిగ్రీల తేడా వచ్చినా మోకాళ్ల చిప్పలు త్వరగా అరిగిపోతాయి. కానీ రోబోటిక్ సర్జరీలో ఆ తేడా ఉండదు. కొత్త మోకాళ్లు 30 నుండి 35 సంవత్సరాల వరకు బాగా పనిచేస్తాయని చెప్పారు.ఈ పద్ధతిలో గాయం చిన్నగా ఉండడం, నొప్పి తక్కువగా ఉండడం, కట్ తక్కువగా ఉండడం వలన రోగులు నాలుగు గంటల్లోనే నడవగలరని, రెండు%-%మూడు రోజుల్లో హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అవగలరని తెలిపారు.ఫిజియో థెరపీ సమయంలో కూడా నొప్పులు తక్కువగా ఉంటాయని వివరించారు.జీవితాంతం నొప్పు లు భరించాల్సిన అవసరం లేకుండా, బ్రతికినంత కాలం స్వయంగా నడిచే అవకాశం ఇస్తుందనే కారణంగా రోబోటిక్ సర్జరీ భవిష్యత్ వైద్య పద్ధతి అని డా. సునీల్ దాచేపల్లి అన్నారు.

## ఏం.ఏ తెలుగులో
### బంగారు పతకం అందుకున్న వాసం మాధురి



**మల్లాపూర్, నవంబర్ 07 (నినాదం) :** మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన వాసం మాధురి, ఎంఏ తెలుగు లో యూనివర్సిటీ బంగారు పథకాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా వాసం మాధురి మాట్లాడుతూ బంగారు పథకం అందడం చాలా ఆనందంగా ఉందని, ఈ స్థాయిలో ఉండటానికి కారణం తన భర్త పోతు వినోద్ కుమార్ అని తెలిపారు. బంగారు పథకం రావడంతో తోటి విద్యార్థులు, బంధువులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## హత్యాయత్నం కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రిమాండ్

**భీమదేవరపల్లి నవంబర్ 7 (నినాదం):** ఇద్దరిపై హత్యాయత్నం చేసిన కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోలీసులు శుక్రవారం రిమాండ్కు తరలించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపిన వివరాలు ప్రకారం హనన్పర్తి నాగారం గ్రామానికి చెందిన బాను హత్యాయత్నంపై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు. బాను కూతురు అఫ్రోజ్ మనుమరాలు సిద్ధికీపై మండల కేంద్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న స్టాలిన్ అనేక వ్యక్తి హత్యా ప్రయత్నం చేసాడు. ఎస్ఐ రాజు విచారణ జరిపి కేసు నమోదు చేసి నిందితున్ని కోర్టులో హాజరుపరిచారు. కాగా కోర్టు నిందితునికి 14రోజుల రిమాండ్ విధించగా రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి
### శెనగాని రాంబాబు గౌడ్



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 7 (నినాదం) :** వినియోగదారుల మన్ననలు పొందాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు శెనగాని రాంబాబు గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన అమృతుల్య టీ స్టాలును ప్రారంభించి మాట్లాడారు. యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యజమాని షేక్ సయ్యద్, మౌలానా, గాలిబ్ మౌలానా ,చోటు, ఎలుగురి రవి ,గోలి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**మునుగోడు నవంబర్ 7 (నినాదం):** మునుగోడు మాజీ శాసనసభ్యులు. ఉజ్జిని యాదగిరి రావు సోదరుడి కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమం హైదరాబాదులోని శంషాబాద్ ఎస్ ఎస్ కన్వెన్షన్ లో హాల్ నెంబర్ రెండు లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రక్తి కడుతున్న రాజకీయ రగడ

**బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య**
**రగులుతున్న రావణాకాష్టం**
**నిరసనలు, ప్రతి విమర్శలతో వేడెక్కిన రాజకీయం**



**మణుగూరు నవంబర్ 7 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో గడిచిన వారం రోజులుగా రాజకీయ రగడ కొనసాగుతుంది. గత ఆదివారం బి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మెరుపు దాడి చేసి ఆఫీసులో కృషి ఫర్నిచర్ ను ధ్వంసం చేసి కార్యాలయాన్ని కాంగ్రెస్ కార్యాలయం గా మార్చేసుకున్నారు. అక్కడినుండి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు మధ్య నిత్యం రాజకీయం రావణాకాష్టం లాగా వెలిగిపోతుంది. ఒకపక్క మణుగూరు పట్టణంలో గత వారం రోజులుగా 144 సెక్షన్ విధించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రత పెంచి ఆయన క్యాంపు కార్యాలయం దగ్గర నిత్యం నిఘా ఏర్పాటు చేశారు. దీంతో తగ్గేది లేదంటూ మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు తన అనుచరులు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పై నిత్యం విమర్శలు ప్రతి విమర్శలతోఓ నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాల్లో రాజకీయం అగ్ని గోళంగా మండిపోతుంది. సోషల్ మీడియా వేదికగా పత్రిక సమావేశాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పై టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నిప్పులు కక్కుతూనే ఉన్నారు. తమ కార్యాలయాన్ని బలవంతంగా లాక్కున్నారని కాంతారావు నిరసిస్తుండగా, లేదు లేదు అది తమ కార్యాలయాన్ని గత ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాక్కోవడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేస్తున్నారు. ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భద్రాచలం క్రాస్ రోడ్డు నుంచి ములుగు జిల్లా ఏటూరి నాగారం వరకు ప్రధాన రహదారిపై గుంతలు పడగా మణుగూరు మండలం మినహా మిగతా మండలాల్లో , బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిరసనలు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డిఎంఎఫ్ టీ నిధులు ద్వారా ప్రధాన రహదారులని అభివృద్ధి చేయాల్సి ఉండగా జిల్లాలో ముగ్గురు మంత్రులు ఆ నిధులను గద్దెల్లా కొట్టుకొని వెళ్లి తమ తమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసుకుంటున్నట్లు రేగ కాంతారావు ఆరోపిస్తున్నారు. పినపాక నియోజకవర్గం లో ప్రధాన రహదారులన్నీ ఇసుక లారీలు వలన ధ్వంసం అయిపోయి కనీసం ద్విచక్ర వాహనాలు ,గాని ఆటోలు భారీ వాహనాలు ప్రయాణం చేసే పరిస్థితి లేదని వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇసుకను రాజకీయం చేసే పరిస్థితి రెండు పార్టీలకు లేదు ఇద్దరు నాయకులకు లేదని రాజకీయ విమర్శకులు మేధావులు ప్రశ్నిస్తున్నారు. దీంతో ఆగని స్థానిక ఎమ్మెల్యే ప్రతి గ్రామంలో పర్యటిస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానిస్తూ ఏకంగా కండవాలు కప్పేస్తున్నారని, మా పార్టీ కార్యకర్తలను బలవంతంగా తమ పార్టీలోకి ఆహ్వానిస్తూ బెదిరిస్తూ వాళ్ల పార్టీలో చేర్చుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్రస్థాయిలో గజమెత్తారు. మణుగూరు లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గతంలో రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో నిర్మించారని స్థానిక ఎమ్మెల్యే ఆరోపిస్తుండగా, కాంతారావు మటుకు ఇది మా సొంత నిధులతో ఈ కార్యాలయాన్ని నిర్మించుకున్నామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఈ కార్యాలయానికి ఎటువంటి సంబంధం లేదని అవసరమైన ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయని ఆయన సవాలు ఇసురుతున్నారు. లేదు లేదు అందుకు తగ్గేదే లేదంటూ స్థానిక ఎమ్మెల్యే కాయం వెంకటేశ్వర్లు కూడా ఎదురుదాడి చేస్తూ తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఆ కార్యాలయము స్థల దాత కూడా మాకు రాతపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగిందని గతంలో కూడా ఇదే కార్యాలయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా కొనసాగిందని ఇది స్థానిక ప్రజలందరికీ తెలిసిందేనని దీన్ని రాజకీయం చేసి రంగు పూయటం సబబు కాదని ఆయన ఆరోపిస్తున్నారు. దీంతో పినపాక నియోజకవర్గం లో రాజకీయం రావణాకాష్టం లాగా రగిలిపోతుంది. రెండు పార్టీలో ఉన్న కార్యకర్తలు అగ్ని గోళంగా మండిపోతు దాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో మణుగూరు పట్టణంలో 144 సెక్షన్ కొనసాగిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇరు పార్టీల నేతలు ప్రజలకు దగ్గరయ్యేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ప్రజా కోర్టులో ప్రజలు ఎవరికి తీర్పిస్తారో ఎవర్ని సీట్ మీద కూర్చోబెడతారు ఎవరిని ఇంటికి పంపిస్తారో కాలమే నిర్ణయిస్తుందని మేధావులు ప్రజలు గొంతు వినిపిస్తుంది. ఇందులో మరీ ముఖ్యంగా రాజకీయాల్లో రక్తి కట్టే సన్నివేశాలను కూడా ప్రజాక్షేత్రంలోనికి తీసుకుని రావడం హర్షించదగ్గ విషయం. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలకు ముందే పినపాకనియోజకవర్గం లో ఏడు మండలాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కిపోయింది. కాగా రాజకీయ పార్టీలో కుల సంఘాలు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. ఇరు పార్టీలలో కుల సంఘ నేతలు ఉంటూ తమ తమ ఉనికిని చాటుకునేందుకు రాజకీయ జెండాల కింద కాలం గడుపుతున్నట్లు తెలుస్తుంది. పార్టీలు వేరైనా కుల సంఘాలు ఐక్యంగా పనిచేస్తామని వేదికల మీద ప్రకటించడం పలు సంచినాలకి గురిచేస్తుంది. ఏది ఏమైనా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇరు పార్టీ నేతలు కార్యకర్తలు తీరు ఎలా ఉంటదో వేచి చూడాల్సిందే.

## మొంథా తుపాను బాధితులను ఆదుకోవాలి

- ఎకరాకు 25 పరిహారం ఇవ్వాలి
- సిపిఐ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి

**భీమదేవరపల్లి నవంబర్ 7 (నినాదం):** మొంథా తుపాను ప్రభావంతోహనుమకొండ జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని వాటిలో ప్రధానంగా భీమదేవరపల్లి మండలంలో తీవ్ర ప్రాణనష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, రోడ్లు దెబ్బతిన్నాయని, జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి బాధితులందరికి నష్ట పరిహారం చెల్లించాలని, వరద ప్రభావంతో దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావం కారణంగా అత్యంత భారీ వర్షాలు కురియడంతో హనుమకొండ జిల్లాలో మరియు భీమదేవరపల్లి మండలంలో తీవ్ర ప్రాణనష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, రోడ్లు దెబ్బతిన్నాయని, వరద ప్రభావంతో దేవాదుల ప్రాజెక్టు పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. కొత్తపల్లి వరద ప్రభావంతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా కాకుండా రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంట పొలాల్లో ఇసుక మేటలు తేలి రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం ఎకరాకు రూ. 10 వేల ప్రకటించిందని, ఆ పంట నష్టం ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, పశు సంపద నష్టపోయిన వారికి కూడా పరిహారం ఇవ్వాలని, ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టు తరగతిన పూర్తి చేసి పంటలకు సాగు నీరు అందించాలని, ఇలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కునేందుకు శాశ్వత పరిష్కారం కోసం నిధులను కేటాయించి, పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**దేశానికి కేరళ ఆదర్శం**

పేదరిక నిర్మూలనలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఆదర్శమని చాడ వెంకట రెడ్డి అన్నారు. కమ్యూనిస్టు పాలన ఉంటే ఏమిటో కేరళ ప్రభుత్వం చూపించి, నిరూపించిందని, కేరళలో పేదరిక నిర్మూలనకు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం తీసుకున్న చర్యలు అమోగమని, విద్య, వైద్య రంగంలోనే కాకుండా సుపరిపాలనలో కేరళ దేశంలో ముందంజలో ఉందని చాడ తెలిపారు.




**వందేళ్ల సిపిఐ జాతను జయప్రదం చేయండి**

సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో జరిగే రాష్ట్ర బస్ జాతను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి పిలుపునిచ్చారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి పోరాడిన చరిత్ర సిపిఐది అని, భారత దేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీ సీపీఐ అని, అధికారం ఉన్న లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ అని ఆన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని, సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో రాష్ట్ర బస్ జాత జరుగునని తెలిపారు. ఈ బస్సు జాత నవంబర్ 18 తేదీన భీమదేవరపల్లి మండలంలోని మాణిక్య పూర్ గ్రామానికి చేరుకొని అక్కడి నుండి హనుమకొండ జిల్లాలో బస్సు జాత ప్రారంభం అయి 19వ తేదీన పరకాలలో ముగించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వెళ్లనుందని తెలిపారు. ఈ బస్సు జాతను పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, ఎన్ ఎ స్టాలిన్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొగల రామచంద్ర రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి అదరి రమేష్, నాయకులు చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ

**కోదాడ(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 32వ రోజు శుక్రవారం 450 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా ఖానాపురం గ్రామానికి చెందిన గింజుపల్లి సురేష్ గురు స్వామి ,కృష్ణవేణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, పందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు, ఆశీర్వాదం, కిరణ్, పి నరసింహారావు, ఐ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..



## మహా ముత్తారం మండలంలో రోడ్డు పునర్నించండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

**మహా ముత్తారం నవంబర్ 7, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని బోర్ల గూడెం నుండి నర్సింగాపూర్ మీనాజీపేట మీదుగా మహా ముత్తారం వరకు రోడ్డును పునర్ నిర్మించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోలం రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బోర్ల గూడెం నుండి మహాముత్తారం వరకు పాదయాత్ర చేసి మండలంలోని సమస్యలపై తహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోర్ల గూడెం నుండి నర్సింగాపూర్ మీనాజీపేట మీదుగా ముత్తారం వరకు రోడ్డును పునర్ నిర్మించాలని, పెగడపల్లి కేశవపురం మధ్య పెద్దవాగుపై ఎత్తైన వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయన అన్నారు. బోర్ల గూడెం నర్సింగాపూర్ మీనాజీపేట రోడ్డు ధ్వంసమై ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర





ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కనీసం అత్యవసర సేవలు వినియోగించుకుందామంటే అంబులెన్స్ రాక తీవ్రమైన సమస్యల మారిందని ఈ ప్రాంత ప్రజలను ఎవరు పట్టించుకోక దౌర్భాగ్య స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధి పట్ల మంత్రి గారికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని, పెద్దవాగుపై ఎత్తైన వంతెన లేకపోవడంతో చిన్నపాటి వర్షానికి 16,17 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, మండల కమిటీ సభ్యులు రాధారపు మల్లయ్య, కుంజం బుధరామ్, మడకం భద్రయ్య, ఆత్కూరి శ్రీధర్, బెల్లం శరత్, బెల్లంకొండ రాజేందర్, కూన సుమన్ తో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వందేమాతరానికి 150 ఏళ్లు..
### విద్యార్థుల్లో దేశభక్తి నింపాలి
### సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శశిపాల్ రెడ్డి



**చేవెళ్ల,నవంబర్ 07 (నినాదం):** వందేమాతరం దేశభక్తి ప్రతీక అని ప్రతి విద్యార్థిలో దేశప్రేమ స్ఫూర్తిని రగిలించేది ఈ గీతమేనాని మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గొప్ప పాత్ర పోషించిందని ఈ తరం పిల్లలు దేశ చరిత్రను తెలుసుకొని, జాతి పట్ల గౌరవభావంతో ఎదగాలని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శశిపాల్ రెడ్డి అన్నారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని వార్డు సమీపంలో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో వందేమాతర గేయాన్ని ఘనంగా ఆలపించారు. విద్యార్థులు సమూహగానంగా వందేమాతరం పాడి దేశభక్తి తీరును ప్రతిబింబించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శశిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశ భక్తి, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు జాతీయ పతాకానికి వందనం చేస్తూ దేశం కోసం త్యాగం చేసిన మహానుభావులను స్మరించారు. పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. అనంతరం దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

## వందేమాతరం స్వాతంత్ర్య స్ఫూర్తికి చిరస్మరణీయం
### ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం):** 150 ఏళ్ల వందేమాతరం స్వాతంత్ర్య స్ఫూర్తికి చిరస్మరణీయ ఘనత అని జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి అన్నారు.దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన వందే మాతరం జాతీయ గీతం150 సంవత్సరాల వేడుకలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, అధికారులు, కార్యాలయ సిబ్బంది కలిసి సమిష్టిగా వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ వందే మాతరం గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు.జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 5 నవంబర్ 2025


# సికేఎం కళాశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహన





**వరంగల్ (నినాదం ) :** వరంగల్ సీకేఎం గవర్నమెంట్ కళాశాల లో సైబర్ క్రైమ్ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ఈ రోజుల్లో సాంకేతిక విజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందిందని ఇంటర్నెట్ , మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్లైన్ బ్యాంకింగ్ వంటి సౌకర్యాలు మన జీవితాన్ని సులభతరం చేస్తున్నాయన్నారు. అదే సాంకేతికతను దుర్వినియోగం చేసే వ్యక్తుల వలన సైబర్ క్రైమ్ అనే కొత్త ముప్పు సమాజంలో ఉత్పన్నమవడం విచారకరమన్నారు. సైబర్ మోసాల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ ఏసీబీ గిరి కుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ ద్వారా జరిగే ఏదైనా నేరాన్ని సైబర్ క్రైమ్ అంటారని తెలిపారు. ఆన్లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార దోపిడీ, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, సైబర్ బుల్లియింగ్ మొదలైనవి వీటి వలన వ్యక్తి గత స్థాయిలో ఆర్థిక నష్టం, మానసిక ఒత్తిడి, ప్రతిష్ట దెబ్బతినడం జరుగుతుందన్నారు. సంస్థలు, బ్యాంకులు కూడా భారీగా నష్టపోయాయని విద్యార్థులు, యువత సోషల్ మీడియా దుర్వినియోగం వలన మానసికంగా ప్రభావితం అవుతున్నారన్నారు. అందుకే భారత ప్రభుత్వము ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 ద్వారా సైబర్ నేరాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ సైబర్ మోసాలను అరికట్టడా కి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బలమైన పాస్వర్డ్లు ఉపయోగించాలని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వెబ్సైట్లో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, ముఖ్యంగా సోషల్ మీడియాలో మర్యాదగా ప్రవర్తించడం కూడా చాలా ముఖ్యమైందన్నారు. అయితే సైబర్ క్రైమ్ అనేది ఆధునిక సమాజం ఎదుర్కొంటున్న ఒక గంభీరమైన సవాలు, సాంకేతికతను సద్వినియోగం చేస్తే అది మనకు మేలు చేస్తుంది ఒకవేళ దుర్వినియోగం చేస్తే అది మనకు ప్రమాదకరమవుతుందని వివరించారు. ప్రతి వ్యక్తి బాధ్యతగా ఆన్లైన్లో వివరించాలని ముఖ్యంగా సమాజంలో విద్యార్థులు, యువత మరియు ప్రతి ఒక్కరూ ఈ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరికైనా సైబర్ సమస్య ఉత్పన్నమైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయపాల్ రెడ్డి , కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్ , లైబ్రేరియన్ అనిల్ కుమార్ , డాక్టర్ ఆయేషా, ఎస్ ఐ శివకుమార్ , ఎండి జహీరుద్దీన్ సూపరిండెంట్ శ్రీనివాస్ , అతిథి అధ్యాపకులు, ఎన్ సీసీ విద్యార్థులు, ఎంబీఏ విద్యార్థులు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం) :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశల అత్తగారి ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని సిఐటియూ కార్యాలయం ఎదుట కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న హత్యలు, హత్యాచారాలు పెరిగిన నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు, ప్రేమోన్మాద దాడులు విద్య వైద్యం ఉద్యోగం ఇలా అనేక సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఐద్వా గుర్తింపు పొంది దేశంలో ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. కావున అందరూ ఆలిండియా మహాసభలను జయప్రదం అలానే విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశలత, జిల్లా కార్యదర్శి బి.సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కమిటీ సభ్యురాలు, కవిత జిల్లా కమిటీ సభ్యులు హసీనా బేగం, నగర నాయకులు శ్రీదేవి, రేఖా, యశోద, రజియా తదితరులు పాల్గొన్నారు.

# అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 7.(నినాదం) :** ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం దర్శించుకున్నారు. ఆడెల్లి నూతన దేవాలయ ప్రారంభోత్సవం, పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకల సందర్భంగా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు. నూతన ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు, మంగళహారతులు, తీర్థప్రసాదాలు కలెక్టర్ కు అందజేశారు. శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాంగ సుందరంగా నూతన ఆలయం ప్రారంభించుకొని, అమ్మవారి కొత్త విగ్రహాన్ని ప్రతిష్ఠించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలని చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు



కలుగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో



లక్ష్మీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ భోజా గౌడ్, ఈవో భూమయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలి

### ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ దివ్యభారతి పిలుపు




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం)** బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సోషల్ మొబిలైజర్ దివ్య భారతి పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో యాక్సిస్ టు జస్టిస్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు బాల్యవివాహాలు, చైల్డ్ లేబర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు18 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేయడం నేరమని,18 సంవత్సరాలలోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని ఆమె సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో బాల్య వివాహాలు జరిగే సమయంలో తమకు సమాచారం ఇచ్చి బాల్యవివాహాలు అరికట్టేందుకు సహాయం అందించాలని కోరారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల అమ్మాయిలకు కలిగే నష్టాలు, ప్రసవ సమయంలో ఎదుర్కొనే సమస్యలపై వారికి అవగాహన కల్పించారు. అమ్మాయిలు పట్టుదలతో చదువుకొని ఆర్థికంగా ఎదగాలని, పెళ్లి వయసు వచ్చేవరకు పెళ్లి చేసుకోకుండా చదువును కొనసాగించాలని కోరారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, సఖి సెంటర్, చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన కలిగించారు. జీవితంలో ఎలాంటి పరిస్థితులు వచ్చిన ఆ సమస్యలకు తట్టుకొని మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె.రాజీ, అధ్యాపకులు కే. కవిత, రాములు నాయక్, బి.రమేష్, నర్సింహులు, కరుణాకర్ గౌడ్, కేజే. సుభాషిని, ఎస్.ప్రశాంతి, టి. యాదగిరి, కే.కవిత, వి.సునీత, వి.సరోజ, కే.పుష్పలత, ప్రియాంక, ఎల్.చిట్టి, ఎన్.హరికుమార్, ఏ. మమత తదితరులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో

# జమ్మికుంట బిజెపి నేతలు



**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో జమ్మికుంట బిజెపి నేత ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ పట్టణ కార్యదర్శి రాకేష్ ఠాకూర్ తోపాటు స్థానిక బిజెపి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి లంకెల దీపక్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ లోని బోరబండ బస్తి లో ఎన్నికల ప్రచారం నిర్వహించామని స్థానికులతో కలిసి మాట్లాడుతున్నప్పుడు బిజెపి అభ్యర్థికి ఓటు వేస్తామని అక్కడి ప్రజలు తెలపడం సంతోషంగా ఉందని రాజేష్ ఠాకూర్ తెలిపారు. అనంతరం బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ మూర్చ అధ్యక్షులు క్రాంతి కిరణ్ లను ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూడి రవిచందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు శనిగరపు రవి గాజుల రాకేష్ తో పాటు బోరబండ బస్తి వాసులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వైన్ షాప్ నిర్మిస్తున్నాం

### ప్రజలకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకుంటాం





**కీసర, నవంబర్ 07 (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధి సత్యనారాయణ కాలనీలో ఏర్పాటు చేస్తున్నటువంటి మద్యం దుకాణంకి స్థానిక ప్రజల నుంచి ఫిర్యాదు వచ్చిన సందర్భంగా మద్యం దుకాణ యజమానులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వైన్స్ టెండర్ డ్రాలో తమ పేరు వచ్చిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎక్సైజ్ శాఖ ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారమే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సత్యనారాయణ కాలనీలోని కాలనీ వాసులతో చర్చించడం జరిగిందన్నారు. కాలనీ నివాసుల షరతులు మేరకు మేము ఒప్పుకున్నామని తెలిపారు. మద్యం దుకాణానికి మూడు వైపులా రోడ్డు ఉందని, తద్వారా కాలనీవాసులకు ఇబ్బంది జరగదని, వాహనదారులకు ఎటువంటి అంతరాయం కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, వైన్స్ షాపు ముందు సెక్యూరిటీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తద్వారా వాహనాలు రోడ్డుపై నిలవకుండా జాగ్రత్తలు పాటిస్తామని తెలిపారు. వైన్స్ షాప్ కి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసి పోలీసుల నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటామని తెలిపారు. కాలనీవాసులకు మేము అన్ని విధాలుగా సహకరిస్తామని వైన్స్ యజమానులు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి,(లోకేశ్వరం)నవంబర్ 7.(నినాదం) :** ఈరోజు ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తండా మరియు లోకేశ్వరం మండలంలోని నరసింహ నగర్ తండా గ్రామాల్లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐ కె పి) మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఎ సి ఎస్), ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కోనుగోలు కేంద్రానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ గారు ప్రారంభించారు .అనంతరం ఎడ్ బిడ్ తండా గ్రామంలో సంత్ సేవాలాల్ మహరాజ్, జగదాంబ మాతా నూతన అలయాల నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్, జగదాంబ మాతా ఆలయాన్ని నిర్మిచండం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. సేవాలాల్ మహరాజ్ సేవలను కొనియాడారు.

# కౌటాల జెడ్పీఎస్ పాఠశాలలో మాక్ పోలింగ్

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 07(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల తహసీల్దార్ ప్రమోద్ కుమార్ ఆదేశానుసారం కౌటాల జెడ్పీఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో మాక్ పోలింగ్ (నమూనా ఎన్నికలు) నిర్వహించారు. కౌటాల మండల విద్యాధికారి గావుడే హన్మంతు, ప్రధానోపాధ్యాయుడు నారాయణ సింగ్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులచే మాక్ పోలింగ్ (నమూనా ఎన్నికలు) నిర్వహించారు. పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు నమూనా ఎన్నికల ప్రక్రియను తహసిల్దార్ ప్రమోద్ కుమార్ వివరించారు. రిటర్నింగ్ అధికారి, ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ అధికారులు, బూతు లెవల్ అధికారి, ఆశా వర్కర్ గా విద్యార్థులు పాత్రలు పోషించారు. 8 మంది విద్యార్థులు పోటీ లో పాల్గొనందుకు నామినేషన్లు వేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు విత్ డ్రాకు టైం ఇచ్చి, స్క్రూటీని చేసి, గుర్తులు కేటాయించారు. పాఠశాలలో పోలింగ్ ఒంటిగంటకు ప్రారంభమై మూడు గంటలకు ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 3.15 గంటలకు కౌంటింగ్ స్టార్ట్ చేసి 4 గంటల వరకు ముగించారు. మాక్ పోలింగ్ ను గుండాయిపేట జెడ్పీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నానాజీ పరిశీలించారు. పాఠశాల సాంఘిక ఉపాధ్యాయులు ఎం. రమేష్, సుశీల దేవి విద్యార్థులకు సహకరించారు. నమూనా ఎన్నికల విధానానికి దిశా నిర్దేశం చేసిన కౌటాల తహసిల్దార్ ప్రమోద్ కుమార్ కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన వచ్చిందని ప్రధానోపాధ్యాయుడు నారాయణ సింగ్ పేర్కొన్నారు.





# పంతులుపల్లి పాఠశాలలో సామూహిక వందేమాతర గీతాలాపన

### వందేమాతర గీతం 150 ఏళ్ల సంబరాలు ఘనంగా



**నల్లబెల్లి, నవంబర్ 7(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి వందేమాతర జాతీయ గీతం 150 ఏళ్ల సంబరాలను పురస్కరించుకొని నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ ఎస్ పంతులుపల్లి పాఠశాలలో సామూహిక వందేమాతర గీతాలాపన ఘనంగా నిర్వహించారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, సహోపాధ్యాయులు కూనమల్ల రాజన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, మాజీ సర్పంచులు గోనె శ్రీదేవి, ఆసం చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి డాక్టర్ రాకం విష్ణు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బైరి రమేష్, చిట్యాల ఉపేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఆవునూరి సుజాత, చిట్యాల కవిత, గ్రామ పెద్దలు ఎరుకల జనార్ధన్, శంకర్, మామిండ్ల మోహన్ రెడ్డి, గుండెబోయిన సాంబయ్య, ఊరటి మల్లయ్య, ఊట్కూరి పద్మ, రాధారపు విజయ, అలాగే పాఠశాల పేరెంట్స్ విద్యార్థులు పాల్గొన్నారు. సందర్భంగాప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి మాట్లాడుతూ బంకిమ్ చంద్ర చటర్జీ 1870ల్లో రచించిన వందేమాతర గీతం భారత స్వాతంత్రోద్యమానికి ప్రేరణనిచ్చిన శక్తివంతమైన గీతం. దేశ ప్రజల్లో దేశభక్తి, ఐక్యతా భావాలను కల్పించడంలో దీని పాత్ర అపారమైనది అని తెలిపారు. నవంబర్ 7 1875నర చించబడిన ఈ గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యు ప్రభుత్వం ఆదేశాల మేరకు పూర్తి నిడివి కలిగిన వందేమాతర గీతాన్ని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సామూహికంగా ఆలపించారూ

# నూతన ఎంపీవోగా బాధ్యతలు చేపట్టిన మౌనిక



**మంథని నవంబర్ 7 (నినాదం) :** రామగిరి మండల పంచాయతీ అధికారిగా గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన ఇష్టవేని మౌనిక శుక్రవారం రామగిరి ఎంపీవో గా పదవి బాధ్యతలు చేపట్టారు. తాడికల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన మౌనిక బాసరలో త్రిబుల్ ఐటీ మెకానికల్ ఇంజనీర్ పూర్తి చేశారు.అంతటితో ఆగకుండా ప్రభుత్వ ఉద్యోగాల వేటలో నిమగ్నమయ్యారు.ఈ క్రమంలోనే గ్రూప్ ఫోర్ లో ప్రతిభ కనబరి 2024 లో ఉద్యోగం పొంది వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం (హైదరాబాద్) లో జూనియర్ అసిస్టెంట్ గా సంవత్సర కాలం పనిచేశారు. ఉన్నత పదవులు అధిరోహించాలని పుస్తకలతో పోటీపడ్డారు.ఇంతలోనే గ్రూప్ 2 లో సత్తా చాటి మళ్లీ ఉద్యోగం సాధించారు.కాగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ద్వారా నియామక పత్రం తీసుకొని రామగిరి ఎంపీవో గా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీఓ ఇష్టవేని మౌనిక ను మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి అభినందించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 8 నవంబర్ 2025

## కార్పొరేషన్ పరిధిలోస్కూల్ విద్యార్థిని అదృశ్యం

### -పిఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు



**జవహర్ నగర్, నవంబర్ 7 (నినాదం):** ఓ ప్రైవేటు స్కూల్ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం కార్పొరేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ స్కూల్లో శృతిక (12) ఏడవ తరగతి చదువుతూ ఉంది. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం 7 గంటలకు నోబుల్ స్కూల్ అంబేద్కర్ నగర్ కు చదువుకోడానికి వెళ్ళింది. తిరిగి సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. తల్లిదండ్రులు తమ కూతురి గురించి చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి దగ్గర వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తల్లిదండ్రులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తీగల సుగుణమ్మ చిత్రపటానికి నివాళులు

**నల్లబెల్లి,నవంబర్ 7 (నినాదం):**
వరంగల్ జిల్లా గోపా ముఖ్య సలహాదారులు, జివిల్లా బార్ అసోసియేషన్ మాజీఅధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాతృమూర్తి కీ.శే. తీగల సుగుణమ్మ (75) ఇటీవల పరమపదించిన విషయం తెలిసిందే. ఆమె దశదిన ఖర్మ కార్యక్రమం శుక్రవారం ఖిలా వరంగల్ పడమరకోట ప్రాంతంలోని వారి నివాసంలో భక్తిశ్రద్ధలతో, కుటుంబ సభ్యులు బంధుమిత్రు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ ప్రత్యేకంగా హాజరై, సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ,తీగల సుగుణమ్మ గారు సజ్జన స్వభావంకలిగిన స్త్రీ. ఆమె ఎల్లప్పుడూ కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను ప్రేమతోఆదరిస్తూ, సేవాభావంతో జీవించారు. గౌడ్ సమాజ అభివృద్ధికి ఆమె చూపినఆసక్తి, నిబద్ధత అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు.ఆమె కుటుంబం ఎల్లప్పుడూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంగర్వకారణమని, తీగల జీవన్ గౌడ్ సమాజానికి అందిస్తున్న న్యాయసేవలు తన తల్లిచూపిన విలువల ప్రతిబింబమని అన్నారు.కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు,మోకుదెబ్బ సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, పంజాల రాజు గౌడ్, తాళ్లపెల్లిచంద్రమౌళి గౌడ్, వల్లుల రవీందర్ గౌడ్, పోశాల సురేష్ గౌడ్, ఉమ్మగాని గణేష్‌గౌడ్, గోపా కార్యకర్తలు, స్థానిక పెద్దలు, బంధుమిత్రులు, పౌరులుపాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం సుగుణమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూభక్తిపూర్వకంగా పుష్పాంజలి ఘటించారు.

## ఘనంగా తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతర గేయం




వందేమాతర 150 ఏళ్ల సంబరాల్లో భాగంగా కార్యక్రమం యువతకు స్ఫూర్తి కావాలని ఎమ్మార్వో ముప్పు కృష్ణ ఆకాంక్ష నల్లబెల్లి, నవంబర్ 7(నినాదం ):వందేమాతర జాతీయ గీతం రచన పూర్తై 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నల్లబెల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సామూహిక వందేమాతర గీతాలాపన ఘనంగానిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు ఉత్సాహంగా పాల్గొని వందేమాతరమ్ గేయాన్ని సమూహంగా ఆలపించారు. జాతీయ గీతం ప్రతిధ్వనులతో కార్యాలయం దేశభక్తి వాతావరణంలో మార్మోగింది.ఈ సందర్భంగా ఎమ్మార్వో ముప్పు కృష్ణ మాట్లాడుతూ,వందేమాతర వంటి జాతీయ గేయాలు దేశ ప్రజల్లో దేశభక్తి, ఐక్యతా భావాలనకలిగిస్తాయి. స్వాతంత్ర్య సమరయోధులకు ఈ గీతం ప్రేరణగా నిలిచింది. నేటి యువత దేశాభివృద్ధికి అంకితభావంతో ముందుకు సాగేందుకు వందేమాతర స్ఫూర్తిగా నిలవాలి అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా వందేమాతర గీతం 150 ఏళ్ల వేడుకలు జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా దేశభక్తిని పునరుద్ధరించే అవకాశం లభిస్తోందన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పాల్గొని దేశభక్తి నినాదాలతో వాతావరణాన్ని మ్రోగించారు.


## అర్హత కలిగిన మిల్లర్లు బీజీలు సమర్పిస్తే ధాన్యం కేటాయిస్తాం

### -జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచన



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం)** జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి ఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని అర్హత కలిగిన మిల్లర్లు వెంటనే బ్యాంకు గ్యారంటీలు సమర్పిస్తే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ సూచించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ సూచన మేరకు మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025- 26 సీజన్ కు సంబంధించి అర్హత సాధించిన 80 మిల్లులకు గాను 18 మిల్లులు ఇప్పటికే బ్యాంకు గ్యారంటీలు సమర్పించగా వారికి ధాన్యం కేటాయించడం జరుగుతోందని తెలిపారు.ఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని మిల్లర్లు వేగంగా 10 శాతం బీజీలు సమర్పించాలని ఆదేశించారు. మిల్లర్లు బదులిస్తూ రెండు, మూడు రోజుల్లో బ్యాంకు గ్యారంటీలు సమర్పించే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. బ్యాంకు గ్యారంటీల విషయంలో మిల్లర్లకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు సహకరిస్తామని లీడ్ బ్యాంకు మేనేజర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు



**హైదరాబాద్, నవంబర్ 7 (నినాదం న్యూస్ ) :** భాగ్యనగరం లోని సుచిత్ర ఎల్.వి కన్వెన్షన్ లో శుక్రవారం జరిగిన కుర్తివాడ గ్రామానికి చెందిన రిపోర్టర్ మన్నే రవీందర్ - లావణ్య దంపతుల కూతురు వివాహానికి టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులు శ్రీ వర్ష -శ్రీనివాస్ రావుల ను ఆశీర్వదించారు. ఈసందర్భంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండల రిపోర్టర్లు కిరణ్ ,మధుసూదన్, స్వామి ,కృష్ణ భాస్కర్ చారీ ,లక్ష్మణ్ ,దయానంద్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి ఆధునిక పంటలపై అవగాహన కల్పించండి

### ఫర్టిలైజర్ దుకాణ డీలర్ల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో నవంబర్ 7, (నినాదం)** రైతాంగానికి ఆధునిక పంటల వైపు మల్లించడం వారికి అవగాహన కల్పించడంలో ఫర్టిలైజర్ దుకాణం డీలర్ల పాత్రకి కీలకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్పుట్ డీలర్లకు నిర్వహించిన దేశీ డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ప్రోగ్రాం లో ఆయన పాల్గొనిమాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలోరు బ్యాచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసినట్లుతెలిపారు. గ్రామాలలో పురుగుమందు దుకాణాలు నిర్వహించుకోవడానికి అవకాశం లభించిందని ఏడవ బ్యాచ్ వ్యక్తులు సైతం వ్యవసాయ సైంటిస్టులచే నిర్వహించేఅవగాహన కార్యక్రమాలకు హాజరుకావాలని ఆయన సూచించారు. వ్యవసాయ రంగంలో కొత్తఉరవడికలు నేర్చుకొని గ్రామీణ స్థాయిలో రైతాంగానికి వెన్ను దన్నుగానిలవాలని అన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఎరువులు, విత్తనాలు,పురుగు మందులు వాడకం వంటి అంశాలపై సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని, ఇన్పుట్ డీలర్లు రైతులకు నమ్మకమైన సమాచారం,నాణ్యమైన ఉత్పత్తులు అందించివ్యవసాయ ఉత్పత్తులు పెంచడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు.వ్యవసాయ రంగం ఆధునికత వైపు దూసుకుపోతున్న ఈ కాలంలో ప్రతి ఇన్పుట్ డీలర్రైతుల మిత్రుడిగా మార్గదర్శగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిబాబురావు, ఔత్సాహిక డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన వస్త్ర పుష్పాలంకరణ మహోత్సవం



**నల్లబెల్లి, నవంబర్ 7(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని అనుములపల్లె విగ్రామంలో నూతన వస్త్ర పుష్పాలంకరణ దోతి (పంచ) కట్టింపు మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్కు కుమారస్వామి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుమారుడు ముస్కు స్వప్న నరేష్ కూతురు అను శ్వేత, కుమారుడ్ వర్ధన్లకు నూతన వస్త్ర పుష్పాలంకరణ దోతి కట్టింపు కార్యక్రమం సాంప్రదాయ పద్ధతిలో జరిగింది.ఈ సందర్భంగా బంధుమిత్రులు, గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారుల జీవితాలు ఆరోగ్యంగా, విద్యలో ప్రతిభావంతులుగా వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు గన్నెబోయిన చేరాలు, మాజీ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపెల్లి అశోక్, గడ్డమీది రత్నాకర్, గౌడ్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ నరేష్ గౌడ్, ముదిరాజు సంఘం అధ్యక్షుడు పప్పు రేణు కుమార్, కస్తూరి రవీందర్, మామిండ్ల ఓదెలు, నానబోయిన రవి, ఉపాస చందర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమ ప్రాంగణం పూలతో, దీపాలతో అలంకరించబడగా సాంప్రదాయ సంగీతం నడుమ వేడుక ఉత్సాహంగా కొనసాగింది.

# డాక్టరేట్ పొందిన కండక్టర్ వేణు



**నర్సంపేట నవంబర్ 7 ( నినాదం న్యూస్ ) :**
సామాజిక సేవా రంగంలో ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన కండక్టర్ గొలనకొండ వేణుకు ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ కె. ప్రసూనలక్ష్మీ శుక్రవారం జ్ఞాపికను అందించి అభినందించారు. గత కొన్నేళ్ల నుండి నర్సంపేట డిపోలో కండక్టర్ గా పని చేస్తూనే వేణు సామాజిక సేవా రంగంలో కొనసాగుతూ వస్తున్నారు. అతని సేవలను గుర్తించి ఇటీవల తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారు ప్రముఖ సినీ నటులు, మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా కండక్టర్ వేణు హైదరాబాదులో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అతను చేసినటువంటి సామాజిక సేవా దృశ్యమాలికల తోటి తయారు చేయించిన భారీ జ్ఞాపికను తోటి సహోద్యోగులు డీఎం ప్రసూనలక్ష్మీ చేతుల మీదుగా వేణుకు అందించారు.ఈ కార్యక్రమంలో డిపో సహాయ మేనేజర్ కె. రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, బొడిగె రాజు, ఎండీ. జానీ పాషా, ద్యాగల వెంకట్రాంనర్సయ్య , బూర ప్రవీణ్ కుమార్ , శ్రీనివాస్ , శ్రీధర్ , హరిప్రసాద్ , మహేష్ , రాములు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయగీతం 150 సంవత్సరాల వేడుకలు నిర్వహించిన ఎస్పీ



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 7.(నినాదం):**
జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నేతృత్వంలో వందే మాతరం" 150 సంవత్సరాల వేడుకలు జాతీయ గౌరవానికి ప్రతీక "వందే మాతరం" దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన వందే మాతరం జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని, నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నేతృత్వంలో జిల్లా పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది అంతా కలిసి సమిష్టిగా లి"వందే మాతరం"లి గీతాన్ని రెండు స్తోత్రాలతో కూడిన ప్రామాణిక రూపంలో సమూహ గానంగా ఆలపించరూ "వందే మాతరం" గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, మరియు దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు.జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు పోలీసు సిబ్బంది, డి పి ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతర జాతీయ గేయానికి 150 సంవత్సరాలు



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 7.(నినాదం):**
వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేడు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వందేమాతర గేయాన్ని ఆలపించారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మేడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, నాయకులు జమాల్, పట్టణ నాయకులు శ్రీరామోజు నరేష్, జుట్టు దినేష్, జప ప్రసాద్, మాజీ కౌన్సిలర్ పాతర్ల గణేష్, సుంకరి రాజేష్, శ్రీకాంత్ రెడ్డి, ఉదయ్ గౌడ్ , తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి మహా పోచమ్మ పున :ప్రతిష్టాపన వేడుకలు







**నిర్మల్ ప్రతినిధి, (సారంగాపూర్) నవంబర్ 7.(నినాదం):**
నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధ అడెల్లి మహా పోచమ్మ ఆలయ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ లు పాల్గొన్నారు. ఆలయ ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేశారు . ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభం తో ఎమ్మెల్యే లకు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వందేమాతరం గీతానికి

## 150వ జన్మదిన వేడుకలు

### -కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు

### -తహశీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయం



**మల్హర్ నవంబర్ 08 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం తాడిచెర్ల లో శుక్రవారం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ, అదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయం లో ఎమ్మార్వో రవికుమార్ కుమార్,ఎంపీడీవో క్రాంతి. కుమార్,ఆధ్వర్యంలో సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించారు.ఈ కార్యక్రమంలో అన్ని ఆఫీస్ కార్యాలయం,లోని సిబ్బంది, స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయులు,ప్రజలు,తదితరులు,పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## ఘనంగా వందేమాతరం గేయం వేడుకలు

### మల్హర్ మండలం బీజేపీ ప్రధాన కార్యదర్శి గంగాధరీ సమ్మయ్య



**మల్హర్ నవంబర్ 07 (నినాదం):**
మల్లారం గ్రామం లో వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మక కార్యక్రమం నిర్వహించారు. మల్హర్ మండలం మల్లారంలో బీజేపీ ఆధ్వ ర్యంలో పాఠశాలల్లో వందేమాతర గే యాన్ని ఆలపించి, దాని గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శి గంగాధరి, సమ్మయ్య వందేమాతరం యొక్క అర్థాన్ని, ఆచరించాల్సిన సంస్కృతిని విద్యార్థులకు తెలియజేశారు.

## సీఎం, ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**సుల్తానాబాద్, నవంబర్ 07(నినాదం):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పెద్ద పల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణా రావు ల పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ ఆవ రణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చ బడును. ఇట్టి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు హాజరై విజ యవంతం చేయాలని మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ కోరారు.

## ఆలయాల కూల్చివేతపై రాచుకున్న అగ్గి..

**గోదావరిఖని నవంబర్ 7 (నినాదం):**
గోదావరిఖని నగరంలో దారి మైసమ్మ గుడులను కూల్చి విధ్వంసాన్ని సృష్టించిన ఘటనతో తీవ్ర అగ్గి రాచుకుంది. ఆలయాల కూల్చివేతను నిరసిస్తూ.. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, హిందూ పరివార క్షేత్రాలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ గుడి ప్రాంగణం ఎదుట సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సమిష్టిగా మైసమ్మ గుడుల కూల్చివేతపై నిరసనగా భవిష్యత్తు కార్యచరణ ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం కూల్చిన మైసమ్మ గుడుల దగ్గర బస్తీ వాసులతో నిరసన చేపట్టాలని, అదేవిధంగా ఆదివారం ఎక్కడైతే గుడులు కూల్చారో అక్కడ ప్రక్షాళన కోసం పూజలు నిర్వహించి శుద్ధి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు.అనంతరం హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్, కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని సంఘాల సమన్వయంతో పోచమ్మ గుడి నుండి ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మైసమ్మ గుడిలను కూల్చిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీని వెంటనే సస్పెండ్ చేయాలని, పూర్తిగా ఎమ్మెల్యే కనుసనల్లో జరిగిన ఈ విధ్వంసకాండకు రామగుండం ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించకపోవడంతో ఆగ్రహించిన హిందూ నాయకులు రాజీవ్ రహదారిపై కూర్చొని రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.